# మీ ఓటు రైతుబంధుకా.. రాబంధులకా?

- కాంగ్రెస్ వస్తే సంక్షోభం
- ఆ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మద్దు
- భవిష్యత్‌ను పణంగా పెట్టుకోవద్దు
- అభివృద్ధిని చూసి ఆలోచించి ఓటేయండి
- ధర్మపురి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- శాయంపేట, గోపాల్‌రావుపేటలో ముమ్మర ప్రచారం

ధర్మారం, అక్టోబర్ 29: 'అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీలేదు.. పల్లెలు, పట్టణాల్లో అభివృద్ధి లేదు. అవినీతి తప్పా వారు చేసిందేమీలేదు.. కానీ సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగింది..రైతు బంధు లాంటి పథకాలతో అన్నదాతల బతుకుల్లో వెలుగులు నింపింది..ప్రజలరా ఆలోచించండి.. మీ ఓటు ఎటువైపు రైతుబంధుకా..రాబంధులకా' అంటూ ధర్మపురి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శనివారం పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం శాయంపేట, గోపాల్‌రావుపేటల్లో ప్రజాఆశీర్వాద యాత్ర చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. గోపాలరావుపేటలో మహిళలు , యువకులు, పార్టీ నాయకులు బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇన్నాళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏమి చేయలేదని ప్రస్తుతం మళ్లీ ఓట్లు వేయమని వచ్చి ఆ పార్టీ నాయకుల అబద్ధపు మాటలు నమ్మవద్దని సూచించారు. అధికారంలోకి వస్తే ఏదో చేస్తామని చెబుతున్న కల్లబొల్లి మాటలను ప్రజలు అసలే నమ్మవద్దని విజ్ఞప్తిచేశారు. సీఎం కేసీఆర్ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలతో మేలు చేశారని చెప్పారు. రైతుల కోసం రైతు బంధు పథకం, రైతు బీమా పథకాలను అమలు చేసి వారికి సహాయాన్ని అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తనదేనని అన్నారు. ఈ క్రమంలో సీఎం కేసీఆర్ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ పేద వర్గాల సంక్షేమం కోసం ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రకటించారని చెప్పారు. ముఖ్యంగా రైతుబంధు పథకం సహాయాన్ని రూ.16,000కు, ఆసరా పింఛన్లను రూ.5,016 పెంపు, ప్రతి తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న అర్హత గల మహిళలకు నెల నెల రూ.3,000 గౌరవ భృతి ,రూ. 400 కే గ్యాస్ సిలిండర్లు అందించడం తదితర పథకాలను అమలు చేయాలని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారన్నారు. ప్రజలు తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి మళ్లీ అధికారంలోకి వచ్చే విధంగా సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జిల్లా పరిషత్ సభ్యురాలు పద్మజ, గ్రామాల సర్పంచులు చెనెల్లి సాయికుమార్, జనగామ అంజయ్య, ఎంపీటీసీ జనగామ లక్ష్మి, నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, ఏఎంసి చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య, జిల్లా సభ్యుడు రామారావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, పార్టీ మండల అధికార ప్రతినిధి గుర్రం మోహన్ రెడ్డి, ఆయా గ్రామాల్లో ఉపసర్పంచ్లు బద్దం శ్యామల తిరుమల్ రెడ్డి, సంకసాని సతీష్ రెడ్డి, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు బొలిశెట్టి సుధాకర్, పంజాల శ్రీనివాస్, పార్టీ నాయకులు బద్దం లక్పతి రెడ్డి, గాగి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, భారత స్వామి సంధినేని కొమురయ్య, జాడి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.


గోపాల్‌రావుపేట గ్రామంలో వృద్ధులను ఓటు అభ్యర్థిస్తున్న ధర్మపురి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్


గోపాల్‌రావుపేటలో బతుకమ్మను ఎత్తుకున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535
★ ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# చెప్పింది చేసి చూపించాం

- రాష్ట్రంలో అభివృద్ధిని ఇంకా వేగవంతం చేస్తాం
- ఇంటింటికీ సంక్షేమ పథకాలు
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్


చొప్పదండి : వెదురుగట్టలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్

చొప్పదండి, అక్టోబర్ 29 : ''తెలంగాణ రాష్ట్రం తెస్తామని చెప్పినం.. తెచ్చినం. 24 గంటల కరెంటు ఇస్తామని చెప్పినం.. ఇస్తున్నం. రూ.200 పెన్షన్ రూ.వెయ్యి చేస్తామని చెప్పినం.. రూ.2016 ఇస్తున్నం.. చెప్పినవన్నీ చేసి చూపించాం'' అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని వెదురుగట్టలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ గుడిపాటి వెంకటరమణారెడ్డి నివాసానికి వెళ్లి, ఆయనను మర్యాదపూర్వంగా కలిసి భోజనం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి ఎన్నికలు జరుగుతున్నాయని, ఈ ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రణాళికలు రూపొందించారని చెప్పారు. గడిచిన పదేళ్లలో రాష్ట్రంలో గట్టి పునాది నిర్మాణం చేసుకున్నామని, నిర్మించుకున్న పునాదిని వేగంగా అభివృద్ధి చేసుకోవడానికి ఈ ఎన్నికలు చాలా ముఖ్యమైనవని, రాష్ట్ర ప్రజలు ఆలోచించాలని కోరారు. రాష్ట్రంలో గతంలో కరెంటు ఉత్పత్తి 7778 మెగావాట్లు ఉంటే దానిని 26 వేల మెగావాట్లకు పెంచినట్లు తెలిపారు. సమైక్యాంధ్రప్రదేశ్‌లో గోదావరినది పై ఒకే ఒక్క ఎస్ఆర్ఎస్పీ మాత్రమే ఉండేదని, రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఎల్లంపల్లి, సుందిళ్ల, మేడిగడ్డ, అన్నారం, దుబ్బగూడెం ఇలా ఆరు ప్రాజెక్టులు నిర్మించుకున్నామని తెలిపారు. ఈ ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ప్రభుత్వం 35 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి సంవత్సరం 10,000 మంది చదువుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో 500 పడకల దవాఖానను ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకం అదేవిధంగా సూక్ష్మ ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. కేసీఆర్ బీమా ఇంటికి ధీమా చాలా గొప్ప పథకమని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ప్రజలపై సోయి, చిత్తశుద్ధి ఉన్నదో? లేదో? ఆలోచించాలని కోరారు. మన సున్న నాయకుడు సీఎం కేసీఆర్ వెంటే తెలంగాణ ప్రజలు స్పష్టంగా ఉన్నారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి, కాంగ్రెస్, బీజేపీల డిపాజిట్లు గల్లంతు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదిగంటి సురేందర్, డాక్టర్ అమిత్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్ర శేఖర్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

## నరసింహస్వామి ఆలయ హుండీలో చోరీ

- డబ్బులు తీస్తూ... వీడియోకు చిక్కిన జూనియర్ అసిస్టెంట్
- మండలంలోని వాట్సాప్‌లలో వైరల్

కొడిమ్యాల, అక్టోబర్ 29: సైకిల్ పుల్లను ఉపయోగించి హుండీలో నుంచి డబ్బు తీస్తున్న ఘటన మండలంలోని నల్లగొండ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లే... మండలంలోని నల్లగొండలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో బోనాల లక్ష్మీరాజం జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా ఇటీవల జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీరాజం సైకిల్ పుల్లను ఉపమోగించి హుండీలో నుంచి డబ్బులు తీస్తున్న వీడియో వైరల్‌గా మారింది. గ్రామంలో శుభకార్యాలకు పురోహితం నిర్వహించే కంచర్ల నందు ఈ వీడియో తీసి విలేకరులకు, సోషల్ మీడియాలో పంపాడు. అలాగే ఆలయ ఈవో మారుతికి కూడా వీడియో పంపగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని పురోహితుడు నందు తెలిపాడు. జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీరాజం రెండు నెలలుగా విధులకు రాకుండా ఇంటి వద్ద రిజిస్టర్‌లో సంతకాలు చేస్తున్న ఈవో పట్టించుకోవడం లేదన్నారు. ఈవిషయమై పైఅధికారులకు ఫిర్యాదు చేయనునట్లు పురోహితుడు నందు చెప్పారు. ఈవో మారుతిని వివరణ కోరగా పైఅధికారులలకు వీడియో పంపించానని, వారి అదేశాల మేరకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## అనుమానాస్పదంగా యువకుడి మృతి

కరీంనగర్ రూరల్/రాంనగర్, అక్టోబర్ 29: ఓ యువకుడు అనుమానాస్పదస్థితిలో వ్యవసాయ బావిలో పడి మృతిచెందిన సంఘటన కరీంనగర్ మండలంలోని దుర్శేడ్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన దుర్గం గంగారాజు (35) డెకరేషన్లకు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతడి భార్య మమత దసరా పండుగకు తల్లిగారి ఇంటికి వెళ్లింది. కాగా శనివారం మధ్యాహ్నం మమత నాగరాజుకు ఫోన్ చేయగా ఇంటి నుంచి బయటకు వెళ్లినట్లు చెప్పాడు. తిరిగి అరగంట తర్వాత నాగరాజు, మమతకు ఫోన్ చేసి మందులు వేసుకోవాలని చెప్పాడు. కాగా రాత్రి అయిన ఇంటికి తిరిగి రాకపోవడంతో ఫోన్ చేయగా నాగరాజు లిఫ్ట్ చేయకపోవడంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కల వెతికారు. కాగా ఆదివారం ఉదయం కుటుంబసభ్యులు కలిసి తోట తిరుపతి షెడ్ వెనకాల ఉన్న చెరువు వద్దకు వెళ్లి చూడగా, అందులో నాగరాజు మృతదేహం తేలియాడుతూ కనిపించింది. నాగరాజు ఎడమ చేతికి గుడ్డ చుట్టి ఉందని, తన భర్త మృతిపై తనకు అనుమానం భార్య మమత తెలిపింది. భార్య మమత ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు.

## మద్యానికి బానిసై సుతారి మృతి

రాంనగర్, అక్టోబర్ 29: ఓ సుతారి మద్యానికి బానిసై నాలుగు రోజుల క్రితం మృతిచెందగా ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుటుంబసభ్యులు తెలిపిన ప్రకారం... కొత్తపల్లి మండలం చింతకుంట ప్రగతినగర్‌కు చెందిన అమిరిశెట్టి తిరుపతి(50), అతడి భార్య మనస్పర్థల కారణంగా వేర్వేరుగా ఉంటున్నారు. తిరుపతి సుతారి పని చేస్తూ ప్రగతినగర్‌లో ఉంటుండగా, అతడి భార్య సీతారాంపూర్‌లో బట్టలు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్నది. కాగా తిరుపతి కుటుంబసమస్యల కారణంగా మద్యానికి బానిసయ్యాడు. నాలుగురోజులుగా మద్యం తాగుతూ అనారోగ్యంతో మృతి చెందాడు. ఇంటి నుంచి దుర్వాసన రాగా స్థానికులు గమనించి కుటుంబసభ్యులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. అతడి కుమారుడు సాయిచరణ్, తండ్రి కిరాయికి ఉన్న ఇంటికి వెళ్లి చూడగా, మృతదేహం కుళ్లి పోయిన స్థితిలో ఉంది. మృతదేహన్ని జిల్లా ప్రధాన దవాఖానలోని మార్చురీకి తరలించారు. తన భర్త మృతిపై ఎలాంటి అనుమానం లేదని మృతిడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.